సంచలన దినపత్రిక
# హంస కలం వార్త
PRGI :T/TG/2026/0126/4786/1242

రిపోర్టర్లు కావలెను
సంప్రదించవలసిన సెల్ నెంబర్
9346255044
9966555449
హంస కలం

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్,సంపుటి :01,సంచిక :32 ,చీఫ్ ఎడిటర్ : వద్ది మధుసూదన్ చారి,వెల రూ. 4/-, సోమవారం 16-02-2026

## నేటి తరానికి స్ఫూర్తినిచ్చేలా పూర్వ విద్యార్థులు తమ అనుభవాలను పుస్తక రూపంలో తీసుకురావాలి

"భవిష్యత్తులో ప్రభుత్వ పాఠశాలలో చదవడం మా అదృష్టంగా విద్యార్థులు భావించే విధంగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతాం" అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆకాంక్షించారు.

ఖమ్మం జిల్లా మధిరలోని తేళ్ల వసంతయ్య స్మారక ప్రభుత్వ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి సంఘం 48వ వార్షిక సమ్మేళనానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.




"భవిష్యత్తులో ప్రభుత్వ పాఠశాలలో చదవడం మా అదృష్టంగా విద్యార్థులు భావించే విధంగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతాం" అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆకాంక్షించారు. ఖమ్మం జిల్లా మధిరలోని తేళ్ల వసంతయ్య స్మారక ప్రభుత్వ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి సంఘం 48వ వార్షిక సమ్మేళనానికి ఆయన మిగతా 2లో

## రుణ మొత్తంలో 70% దాకా కేంద్రమే గ్యారంటీగా ఉంటుంది.

చిన్న పట్టణాలకు రూ.5,000 కోట్ల నిధి

నగరాలు, పట్టణాలను ఆర్థిక ప్రగతికి గ్రోత్ ఇంజిన్లుగా మార్చే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది.

పట్టణాల్లో మౌలిక వసతుల కల్పన, వాటి అభివృద్ధి కోసం అర్బన్ చాలెంజ్ ఫండ్ (యూసీఎఫ్) ఏర్పాటు చేసింది



నగరాలు, పట్టణాలను ఆర్థిక ప్రగతికి గ్రోత్ ఇంజిన్లుగా మార్చే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. పట్టణాల్లో మౌలిక వసతుల కల్పన, మిగతా 2లో

రాబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో తెలంగాణ జాగ్రృతి

## అభ్యర్థులు బరిలోకి దిగబోతున్నారు



బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి.. తెలంగాణలో కొత్త రాజకీయ పార్టీ రాబోతున్నట్లు జాగృతి అధ్యక్షురాలు కవిత ప్రకటించిన విషయం తెలిసిందే.

ఈ క్రమంలో వచ్చిన గ్రామ పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో ప్రత్యక్షంగా వారు పోటీ చేయలేదు. కానీ మున్సిపల్ ఎన్నికల్లో మాత్రం కవిత అనుచరులు పలు మున్సిపాలిటీల్లో ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ నుంచి పోటీ చేసి విజయం సాధించారు.

బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి.. తెలంగాణలో కొత్త రాజకీయ పార్టీ రాబోతున్నట్లు జాగృతి అధ్యక్షురాలు కవిత ప్రకటించిన మిగతా 2లో

## యూట్యూబర్లపై కఠిన చర్యలు తీసుకోవాలి



- మేడారం జాతరలో కర్నూలుకు చెందిన చిరువ్యాపారి వలీని లక్ష్యంగా చేసుకుని వేధించిన యూట్యూబర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని ఏఐఎంఐఎం అధినేత, ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ డిమాండ్ చేశారు.
- ఈ ఘటనపై ఆయన తీవ్రంగా స్పందిస్తూ తెలంగాణ పోలీసులకు మరియు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

మేడారం జాతరలో కర్నూలుకు చెందిన చిరువ్యాపారి వలీని లక్ష్యంగా చేసుకుని వేధించిన యూట్యూబర్లపై మిగతా 2లో

## కరీంనగర్ మేయర్ పోటీలో ఉన్నాం



- కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కు జరిగిన ఎన్నికల్లో 30 స్థానాల్లో విజయం సాధించిన బీజేపీ కే మేయర్ పీఠం దక్కుతుందని అంతా భావించారు.కానీ చివరి నిమిషంలో రాజకీయ సమీకరణలు వేగంగా మారుతున్నాయి.
- ఈ క్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలు ఉమ్మడి జిల్లా రాజకీయాల్లో పెను సంచలనం సృష్టిస్తున్నాయి.

కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కు జరిగిన ఎన్నికల్లో 30 స్థానాల్లో విజయం సాధించిన బీజేపీ కే మేయర్ పీఠం దక్కుతుందని అంతా భావించారు.కానీ చివరి నిమిషంలో మిగతా 2లో

## మేము అనుకున్నన్ని రాలేదు... కాంగ్రెస్ పరిస్థితి కూడా అదే

హంగ్ వచ్చిన ప్రాంతాల్లో పరిస్థితి తమకు అనుకూలంగా ఉందని వ్యాఖ్య

ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో హంగ్ వచ్చిన ప్రతిచోటా కాంగ్రెస్ అరాచకాలు సృష్టిస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు.

కొన్ని చోట్ల బీఆర్ఎస్ కౌన్సిలర్లను బెదిరిస్తున్నారని, కిడ్నాప్ చేస్తున్నారని ఆరోపించారు.

హైదరాబాద్‌లో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం కాంగ్రెస్. సీపీఐ అలయెన్స్‌లో ఉన్నాయని సింగరేణిలో కొన్నిచోట్ల బీజేపీ, సీపీఐ సైతం కలిసి పనిచేస్తున్నాయని కేటీఆర్ తెలిపారు.

సింగరేణిలో జరుగుతున్న దోపిడిని అరికట్టడానికే కొన్నిచోట్ల సీపీఐకి మద్దతిచ్చామన్నారు.

సింగరేణిలో జరుగుతున్న అవినీతిపై ఎట్టిపరిస్థితుల్లో బీఆర్ఎస్ పోరాటం చేస్తుందన్నారు.

తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ఫలితాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తనదైన శైలిలో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.




ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో హంగ్ వచ్చిన ప్రతిచోటా కాంగ్రెస్ అరాచకాలు సృష్టిస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు.కొన్ని చోట్ల మిగతా 2లో

## కాంగ్రెస్, బీఆర్ఎస్‌లతో ఎంఐఎం అక్రమ సంబంధం



- కాంగ్రెస్ హామీల సంగతి చూస్తా
- మోదీ పాలన, కార్యకర్తల కష్టంతో కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో బీజేపీ మెజారిటీ స్థానాలు గెలుచుకుందని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్‌పేర్కొన్నారు.
- అద్భుతమైన తీర్పు ఇచ్చిన కరీంనగర్ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.
- ఇండిపెండెంట్లు కూడా చేరడంతో మ్యాజిక్ ఫిగర్ దాటిందన్నారు.

మోదీ పాలన, కార్యకర్తల కష్టంతో కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో బీజేపీ మెజారిటీ స్థానాలు గెలుచుకుందని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్‌పేర్కొన్నారు.ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ అద్భుతమైన తీర్పు ఇచ్చిన కరీంనగర్ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. మిగతా 2లో

## దళితుడిని అధ్యక్షా అని పిలిచేలా చేశా

'నేనే రాజు నేనే మంత్రి' అంటూ తాను ఇటీవల చేసిన వ్యాఖ్యలపై విపక్ష నాయకులు విమర్శలు గుప్పించడంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు

'నేనే రాజు నేనే మంత్రి' అని వ్యాఖ్యలు చేశారు.

ఈ వ్యాఖ్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తదితరులు విమర్శలు గుప్పించారు.

దీంతో రేవంత్ రెడ్డి తాజాగా ఆ వ్యాఖ్యలపై స్పష్టతను ఇచ్చారు. తన వ్యాఖ్యలను వక్రీకరించారని ఆయన అన్నారు

నేను ఎప్పుడూ పాలకుడిగా ప్రవర్తించలేదని, సేవకుడిగానే భావిస్తున్నానని అన్నారు.

సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు.

తెలంగాణకు దళిత ముఖ్యమంత్రిని చేస్తానని మాట ఇచ్చి కేసీఆర్ తప్పాడు. కానీ తాము అలా చేయలేదు.



వ్యాఖ్యలపై విపక్ష నాయకులు విమర్శలు గుప్పించడంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. ఇటీవల విలేకరులతో పిచ్చాపాటిగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ 'నేనే రాజు నేనే మంత్రి' అని వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తదితరులు విమర్శలు గుప్పించారు.దీంతో రేవంత్ రెడ్డి తాజాగా ఆ వ్యాఖ్యలపై స్పష్టతను ఇచ్చారు. తన వ్యాఖ్యలను వక్రీకరించారని ఆయన అన్నారు. గెలుపు,

'నేనే రాజు నేనే మంత్రి' అంటూ తాను ఇటీవల చేసిన ఓటమి అన్నింటికీ తానే మిగతా 2లో

## బీఆర్ఎస్ హాయంలో పండుగలకు పూర్వ వైభవం



- బీఆర్ఎస్ పార్టీ హయాంలోనే పండుగలకు పూర్వ వైభవం వచ్చిందని, పండుగలకు పూర్వవైభావాన్ని తెచ్చిన ఘనత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కుతుందని మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ పేర్కొన్నారు.
- మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని గంగాధర మండలం కోట్లనరసింహులపల్లి లోని ఎరుకల నాంచారీశ్వర ఆలయంలో నిర్వహించిన మహాశివరాత్రి వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే పాల్గొన్నారు.
- ఆలయ పురోహితులు, నిర్వాహకులు మాజీ ఎమ్మెల్యేకు సాదర స్వాగతం పలికారు. మిగతా 2లో

## గ్రహాంతరవాసులు ఉన్నారనే విషయాన్ని తాను బలంగా విశ్వసిస్తున్నాను

ఏదో ఒక గ్రహంపై గ్రహాంతరవాసులు ఉన్నారనే విషయాన్ని తాను బలంగా విశ్వసిస్తున్నానని అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా తెలిపారు.



ఏదో ఒక గ్రహంపై గ్రహాంతరవాసులు ఉన్నారనే విషయాన్ని తాను బలంగా విశ్వసిస్తున్నానని అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా తెలిపారు. మిగతా 2లో

## "పెంచుతోంది పొట్టను మాత్రమే.. సైన్యాన్ని కాదు"

సైన్యాన్ని పెంచాల్సింది పోయి..

హంగేరీ వైఖరిపై ఉక్రెయిన్ గుర్రు

రష్యా-ఉక్రెయిన్ యుద్ధం నాలుగో ఏట అడుగు పెడుతున్నా.. శాంతి దిశగా అడుగులు పడటం లేదు సరికదా దేశాధినేతల మధ్య మాటల యుద్ధం శృతిమించుతోంది.



రష్యా-ఉక్రెయిన్ యుద్ధం నాలుగో ఏట అడుగు పెడుతున్నా.. శాంతి దిశగా అడుగులు పడటం లేదు సరికదా దేశాధినేతల మధ్య మాటల యుద్ధం శృతిమించుతోంది.రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు అత్యంత సన్నిహితుడిగా మిగతా 2లో

## బంగ్లా కొత్త ప్రభుత్వ ప్రమాణస్వీకారానికి ప్రధాని మోదీకి ఆహ్వానం!

బంగ్లాదేశ్‌లో కొలువుదీరనున్న బీఎన్‌పీ నూతన ప్రభుత్వం

ప్రమాణస్వీకారానికి ప్రధాని మోదీకి ఆహ్వానం పంపనున్న బీఎన్‌పీ



బంగ్లాదేశ్‌లో ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఘన విజయం సాధించిన బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బీఎన్‌పీ) ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతోంది. తారిఖ్ రెహమాన్ నేతృత్వంలో మిగతా 2లో

## జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలో కొండపై వెలసిన శ్రీశ్రీ శ్రీ మల్లికార్జున స్వామి భ్రమరాంబ కేతమ్మ



**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక .. 15 - ఫిబ్రవరి -26:** దేవాలయంలో ఆదివారం మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకుని 40 వ కళ్యాణోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా స్థానిక తాజా మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో,సుఖ సంతోషాలతో ఉండాలని మల్లికార్జున స్వామి వేడుకున్నారు.అనంతరం జగద్గిరిగుట్ట డివిజన్ ప్రజలందరికీ మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ జెకె.శేఖర్ యాదవ్. అధ్యక్షులు.గండి రాజు యాదవ్,కమిటీ సభ్యులు అంజన్ యాదవ్. నర్సింలు. సాయిలు యాదవ్.పి.సమ్మయ్య యాదవ్.మల్లేష్ యాదవ్. కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# మహా శివరాత్రి సందర్భంగా



**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక .. 15 - ఫిబ్రవరి -26**: 124 డివిజన్ ఆల్విన్ కాలనీ లాస్ట్ బస్ స్టాప్లో గల శివాలయంలో భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో టీపీసీసీ జనరల్ సెక్రటరీ జగదీశ్వర్ గౌడ్ తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించిన శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీమతి శిరీష సత్తూర్. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్ , పట్వారీ శేషిధర్ , సంజీవ రెడ్డి , సమ్మారెడ్డి, పోశెట్టి గౌడ్, నవీన్ రెడ్డి, ప్రభాకర్, మన్నేపల్లి శ్రీనివాస్, అశోక్ గౌడ్, శ్రీదేవి, గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి పర్వదినమున శివాలయలలో

జరిగిన ప్రత్యేక పూజలలో పాల్గొన్న జనసేన నాయకులు : ప్రేమ కుమార్‌లిలి



**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక .. 15 - ఫిబ్రవరి -26:** మహాశివరాత్రి శుభ సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం భారత్ నగర్ కాలనీ లోని శ్రీ హరిహరక్షేత్ర దేవస్థానం చైర్మన్ నాగిరెడ్డి ఆహ్వానం మేరకు కూకట్ పల్లి నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమకుమార్ ప్రత్యేక పూజలలో పాల్గొని తీర్థ ప్రసాదాలు తీసుకున్నారు. ఈ శివరాత్రి పర్వదిన పూజలలో జనసేన పార్టీ నాయకులు కొల్లా శంకర్, పోలెబోయిన శ్రీనివాస్ , బందిరెడ్డి గోపి,గుడి కమిటీ నెంబర్లు బిక్షపతి గౌడ్ వెంకటపతి రాజు సత్యనారాయణ నాగేంద్ర కుమార్ మన్నెమ్మ వర్రె నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి సందర్భంగా వివిధ మసీర్లలో పూజ కార్యక్రమంలో పాల్గొన్న

వడ్డేపల్లి రాజేశ్వరరావు





**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక .. 15 - ఫిబ్రవరి -26:** శేర్లింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని దీనబంధు కాలనీ శివ భక్త మార్కండేయ స్వామి ఆలయం మరియు ఆల్వేన్ కాలనీ ఫేస్--2లోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయాలలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలలో ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొని పరమశివుని దివ్య దర్శనాన్ని గావించారు. ఈ సందర్భంగా శివయ్యకు అభిషేకం చేసి, గోత్ర నామార్చన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ మహాశివరాత్రి పర్వదినం ప్రతి ఒక్కరి జీవితంలో ఆధ్యాత్మిక శుద్ధి, ధర్మబద్ధమైన జీవనానికి ప్రేరణనిచ్చే మహత్తర పర్వమని పేర్కొన్నారు. పరమశివుని కృపతో ప్రజలందరూ ఆరోగ్యంగా, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. దేవాలయాలు కేవలం ఆరాధన కేంద్రాలే కాకుండా సమాజాన్ని ఐక్యతతో ముందుకు నడిపించే పవిత్ర కేంద్రాలుగా నిలవాలని, యువత సనాతన ధర్మ విలువలను ఆచరించి దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు, పూజా కార్యక్రమంలో పాల్గొన్న వడ్డేపల్లి రాజేశ్వర్ ని ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భాస్కర్ రెడ్డి, స్థానిక బిజెపి నాయకులు రామరాజు, నర్సింగ్, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శివనామస్మరణతో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి ఉత్సవాలు






**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక .. 15 - ఫిబ్రవరి -26:** ఆదివారం కేపీహెచ్బీ కాలనీ లో ఘనంగా జరిగాయి. కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో కాలనీ రమ్య గ్రౌండ్ లో జరిగిన ఈ కార్యక్రమానికి టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ సేవాలాల్ బడుగు బలహీన వర్గాలకు చేసిన సేవలను కొనియాడారు .సంచార జాతులుగా ఉన్న నాయక్ లను అభివృద్ధి బాటలో పయనించేలా చేసిన గొప్ప పోరాట యోధుడన్నారు. ఈ కులానికి సంబంధించి ఎప్పుడు ఎక్కడ ఎవరికి ఎలాంటి అవసరమైనా తాము అన్నివేళలా అందరికీ అండగా ఉంటామని, ప్రభుత్వం తరఫునుంచి రావాల్సిన అన్ని ప్రయోజనాలు అందేలా తగిన సహాయ సహకారాలు అందిస్తామన్నారు. సేవాలాల్ మహారాజ్ విగ్రహాశీ ఏర్పాటుకు అన్ని ఏర్పాట్లు చూస్తామన్నారు .సేవాలాల్ ను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని సూచించారు. రమ్య గ్రౌండ్ నుంచి ఫిఫ్త్ ఫేస్ వరకు నిర్వహించిన భారీ ర్యాలీని రమేష్ జెండా ఊపి ప్రారంభించారు .నిర్వాహకులను అభినందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గాలి బాలాజీ, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, సంజీవరావు ,అరవింద్ రెడ్డి , పొదుగు అప్పారావు ,శివ చౌదరి, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలో ఓం నమశ్శివాయ నామస్మరణలతో రథోత్సవ శోభాయాత్రలు



ఆర్మూర్ మండల **ఫిబ్రవరి 15 (హంస కలంన్యూస్):** నిజామాబాద్ జిల్లా ఆర్మూర్, బాల్కొండ నియోజకవర్గంల లో అన్ని గ్రామాలలో, మండల కేంద్రాల్లో ఆదివారం రోజున మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తులు సకుటుంబ సపరివారంగా ఆలయాలకు వెళ్లి శివపార్వతులను దైవ దర్శనం చేసుకున్నారు. ఆయా గ్రామాలలో, మండల కేంద్రాల గ్రామాలలో శివరాత్రి రోజున భక్తుల జాగారం, దీపారాధనలు పురస్కరించుకొని ముందుగా శివాలయాల ముందు వేద పండితులచే యజ్ఞ హోమాలు సాయంత్రం వేళ నిర్వహించి, రథోత్సవాన్ని రంగురంగుల పూలతో పేర్చి, రథోత్సవం పై శివ పార్వతుల దేవత విగ్రహాలను పేర్చి రథోత్సవానికి తాడును కట్టి, రథోత్సవం ముందు మహిళలు మంగళ హారతులతో ఓం నమశ్శివాయ అంటూ గ్రామ ప్రజలు, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, ఆయా గ్రామాల పాలకవర్గ సభ్యులు రథోత్సవాన్ని ఆయా గ్రామాలలో ప్రధాన వీధుల ఉన్న శోభాయాత్రగా ఊరేగించి ఆలయం వరకు తిరిగి తీసుకొచ్చారు. ఈ రథోత్సవంలో గ్రామ మహిళలు అడుగడుగునా శ్రీ స్వామివారికి మంగళ హారతులతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు జరిపి స్వామివారిని దర్శించుకున్నారు. రథోత్సవ, జాగారం సందర్భంగా భక్తులకు ఆలయాల వద్ద ఆయా గ్రామాల గ్రామవృద్ధి కమిటీ ఆధ్వర్యంలో, ఆలయాల కమిటీ ఆధ్వర్యంలో నృత్యాలు, భజనలు, కీర్తనలు ఏర్పాటు చేశారు. భక్తులు శివాలయాల వద్ద భక్తి పాటలతో తేలిపోయారు. సోమవారం రోజున జాగారం, ఉపవాస దీక్షలు చేపట్టిన భక్తులకు, గ్రామ ప్రజలకు, జాతరకు విచ్చేసిన ఇతర గ్రామాల ప్రజలకు సోమవారం రోజున జాతరాలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తారు. మహాశివరాత్రి పురస్కరించుకొని ఆయా గ్రామాల గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, కార్యదర్శులు, కారోబార్లు, ఆ గ్రామాలలోనే స్థానికంగా ఉండి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా రోడ్లకు పరిశుభ్రత, వీధుల గుండా నీటి సౌకర్యం, భక్తులకు తాగునీటి సౌకర్యం సౌకర్యం కల్పించడమే కాకుండా, ఆలయాలకు విచ్చేసిన భక్తులకు సేవలు అందిస్తూ కృషి చేశారు.

# ఓం నమశ్శివాయ నామ స్మరణలతో మార్మోగిన శివాలయాలు











ఆర్మూర్ డివిజన్ **ఫిబ్రవరి 15 (హంస కలంన్యూస్):** నిజామాబాద్ జిల్లా ఆర్మూర్, బాల్కొండ నియోజకవర్గంలోని ఆయా గ్రామాలలో, ఆయా మండల కేంద్రాల్లో గల శివాలయాలలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఇంటిల్లి పాదిళ్లు వేకువజామున లేచి, స్నానమాచరించి, నూతన వస్త్రాలు ధరించి,ఇంటి ముందు కల్లాపి, రంగురంగుల ముగ్గులు వేసి, ఇంటిలో ముందుగా శివపార్వతులకు దీపాలు వెలిగించి, ప్రత్యేక పూజలు జరిపి, సకుటుంబ సపరివారంగా ఆయా గ్రామాల్లోని శివాలయాలకు వెళ్లి, క్యూలైన్లో నిలిచి శ్రీ స్వామివారి దైవదర్శనం చేసుకున్నారు. ఆలయాలలో నిర్వహించే యజ్ఞ హోమాలలో సైతం పాల్గొని, ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి, శ్రీ స్వామి వారి దైవదర్శనం చేసుకుని వేద పండితులు అందించే తీర్థప్రసాదాలు తీసుకొని, ఆలయం ఆవరణలో కొంతసేపు భక్తులు సేదదీరారు. సాయంత్రం వేళ ఆయా గ్రామాలలో రథోత్సవానికి గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు రంగురంగుల పూలు కట్టి, రథోత్సవాన్ని గ్రామాల్లోని ప్రధాన వీధుల గుండా శోభాయాత్రగా ఊరేగింపు నిర్వహించారు. కొన్ని శివాలయాల్లో రాత్రివేళ భక్తులు దీపాలను ఆలయం ఆవరణలో అలంకరించారు. మరి కొన్ని ఆలయాలలో భక్తుల దీపాలతో శివలింగాలను, శివపార్వతుల తీర్చిదిద్దారు. భక్తుల దీపాలతో శివాలయాలు దీపాల కాంతితో కళకళలాడాయి. భక్తులు శివాలయాల్లోనే ఓం నమశ్శివాయ అంటూ జాగరణలు నిర్వహించారు. భక్తుల సౌకర్యార్థం అన్ని గ్రామాలలో గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక పాలకవర్గ సభ్యులు భక్తులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయడమే కాకుండా, అన్ని వసతులు కల్పించారు. ఇండ్ల ముందు పచ్చని తోరణాలు కట్టి, బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రమైన మోర్తాడ్ లోని అతి పురాతనమైన, అతి ప్రసిద్ధిగాంచిన శివాలయంలో మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మహిళలు, భక్తులు, యువతి, యువకులు, సకుటుంబ సపరివారంగా భక్తులు విచ్చేసి శివాలయంలో గల వినాయకుని వద్ద, నందీశ్వరుని వద్ద ప్రత్యేక పూజలు జరిపి, నందీశ్వరునికి గంగాజలాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులు క్యూ లైన్ లో వెళ్లి ఆలయంలో గల శివున్ని దైవదర్శనం చేసుకుని, ఆలయం బయట సేద తీరారు. గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో వేద పండితులచే యజ్ఞ హోమాలు నిర్వహించారు. మోర్తాడ్ శివాలయంలోకి వేలాదిగా భక్తులు ఉదయం నాలుగు గంటల నుండి విచ్చేసి, శ్రీ స్వామివారి దైవదర్శనం చేసుకొని తీర్థప్రసాదాలు అందుకున్నారు. గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు భక్తుల సౌకర్యార్థం అన్ని వసతులు కల్పించారు. గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, దీక్షాపరులు, స్థానిక పోలీసులు భక్తులు దైవ దర్శనం చేసుకునేలా సేవలందించారు. భక్తుల ఓం నమశ్శివాయ నామ స్మరణలతో మోర్తాడ్ లోని శివాలయం, మోర్తాడ్ మండలంలోని గాండ్ల పెట్, దొనకల్, ధర్మోరా, శెట్టిపల్లి, పాలెం, తిమ్మాపూర్, వడ్డాట్, దోన్ పాల్, సుంకెట్ గ్రామాలలో గల శివాలయాలు భక్తుల ఓం నమశివాయ: నామ స్మరణలతో మారు మ్రోగాయి. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆయా గ్రామాల స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యదర్శులు, కారో బార్లు భక్తులకు రోడ్ల శుభ్రత, తాగునీటి సౌకర్యం కల్పించారు. స్థానిక ఎస్సై, బి. రాము శివాలయానికి విచ్చేసి శ్రీ స్వామివారిని ప్రత్యేక దైవదర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు మోర్తాడ్ ఎస్సై,బి. రామును శాలువా కప్పి సత్కరించారు. మోర్తాడ్ మండలంలోని ఆలయాలు, గ్రామాలు ఓం నమశ్శివాయ నామస్మరణలతో కిటకిటలాడాయి. ఈ సందర్భంగా వేద పండితులు, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, దీక్ష పరులు, భక్తులు మాట్లాడుతూ, మోర్తాడ్ లోని శివాలయంలో గత ఎనిమిది వందల సంవత్సరాల క్రితం స్వయంభు లింగము వెలిసిందని, భక్తులు మొక్కిన కోరికలునెరవేరడం వల్ల వేలాదిగా భక్తులు తరలివస్తు శ్రీ స్వామివారిని దైవదర్శనం చేసుకున్నారని, మోర్తాడ్ లోని శివాలయం కు కరీంనగర్, ఆదిలాబాద్, నిర్మల్, కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాల నుండి కాకుండా, మహారాష్ట్ర ప్రాంతమైన నాందేడ్ జిల్లాల నుండి భక్తులు తరలివచ్చి స్వామివారిని దైవదర్శనం చేసుకుంటారని, ఇతర జిల్లాల నుండి వచ్చే వారికి వేములవాడలో మాదిరిగానే గదుల సౌకర్యం, జాగరణ, నివాసం ఉండేలా, భక్తులు మొక్కిన మొక్కలు చెల్లించుకునేలా, అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగిందని, దీంతో ప్రతి సంవత్సరం భక్తుల కోరికలు నెరవేరడం వల్ల దినదిన అభివృద్ధి చెందుతుందని వారు పేర్కొన్నారు.

# జోరుగా భక్తిశ్రద్ధలతో కొనసాగిన లింగమయ్య పూజలు















బాల్కొండ మండల **ఫిబ్రవరి 15 (హంస కలంన్యూస్):** నిజామాబాద్ జిల్లా బాల్కొండ మండల కేంద్రంలోని స్వయంభు లింగమయ్య క్షేత్రం భక్తులకు కొంగు బంగారంగా ఉంది. "అల్లకొండ పూరి రమ్య నాగై: నవభి రవృత ఇ తత్రైష తు మహా యోధ: అల్లైయ్య, కొండైయ్య శిలా రూపహ: ప్రతిష్ఠిత ××" 1059 ఏర్పడ్డ నాటి అల్లకొండ నేటి బాల్కొండ అనేక పవిత్ర దేవాలయాలకు ప్రసిద్ధి చెందింది,పూర్వపు రాజు కూతురు పూజించిన శివలింగం ఇప్పటికి చెక్కు చెదరకుండా ఉంది, ప్రతి సోమవారం స్థానిక పూజారి అంజయ్య నెత్రుత్వంలో శివునికి పూజలు చేయడం విశేషం.పైగా ఈ ప్రాంతం గోదావరి నదికి దగ్గరగా ఉంది.బాల్కొండ లో ఐదు ఆలయాలకు ప్రసిద్ధి శ్రీ నిమిషంభ దేవి ఆలయం,విసాలు ఇచ్చే వీరాంజనేయ స్వామి ఆలయం, శ్రీ పడాల లక్ష్మి నర్సింహా స్వామి ఆలయం, శ్రీ సీతారాముడు మరియు లక్ష్మణుడు అడవిలో నివసించి ఈ ప్రాంతంలోని కుస్తాపురం చేరుకుని ఇసుక లింగాన్ని ప్రతిష్టించిన పవిత్ర భూమి.

**వృక్ష శివమయం వాతి వాయుమేవ నిరంతరం !**

యత ఉత్వాస నిశ్వాసౌ భజత : శివమేవ మే !! ఇక పోతే 60 సంవత్సరాల క్రితం (23-01 -1965) న పూర్వ అల్లకొండ ఏ బాల్కొండకు 2 కిలోమీటర్ దూరంలో ఉన్న వ్యవసాయ క్షేత్రంలో రామేయ్య అనే రైతు నాగలి పట్టి భూమిలో పోలం దున్నే సమయంలో కాడి ఎద్దులు ఆకస్మాతుగా ఆగి పోవడంతో స్వయంభు లింగమయ్య శివరాత్రి రోజు భక్తులు మొక్కులు చెల్లించుకున్నారని ఆలయ అధ్యక్షులు గుట్ట పక్క గంగా కిషన్ తెలిపారు.1965 ఉగాది రోజున భక్తజన సభ్యులతో కలిసి ఉగాది పర్వదినాన " శావ "తో ఊరేగింపుగా తీసుకువచ్చి స్వయంబు లింగాన్ని, గణేష్, నాగసర్ప, ఆంజనీయ విగ్రహ ప్రతి స్థాపన చేసున్నట్లు పూర్వ పెద్దల ద్వారా తెలిసిందని ప్రస్తుత ఆలయ పూజారి శ్రీ శ్రీ శ్రీ గణేష్ జోషి తేలియజేశారు.

**అన్నదానాలు**

స్వయంభూ శ్రీ లింగమయ్య ఆలయంలో 2015 నుండి 2025 వరకు ప్రతి సంవత్సరం మహా శివరాత్రి రోజుల్లో ఐదు రోజుల పాటు ఆలయానికి వచ్చే భక్తులకు మా నాన్నగారు కీ, శే,బుసం రాములు ఆదేశంతో ప్రతి సంవత్సరం శివరాత్రి పర్వదినాల్లో దాదాపు 3000 మందికి అన్నదానం చేస్తున్నట్లు భూసం సత్యనారాయణ తెలియజేశారు.



# శివరాత్రి సందర్భంగా అభిషేకాలు మరియు ప్రసాదం వితరణ

కరీంనగర్ జిల్లా స్టాపర్ **ఫిబ్రవరి 15 (హంస కలంన్యూస్):** ఆదివారం రోజున శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని వాసవి వనిత వాగ్దేవి క్లబ్, కరీంనగర్ వారి ఆధ్వర్యంలో భగత్ నగర్ లోని హెలిప్యాడ్ హనుమాన్ టెంపుల్ లో గల శివలింగానికి క్లబ్ సభ్యులతో అభిషేకాలు నిర్వహించడం జరిగింది. మరియు రుద్ర వత్తులతో దీపాలంకరణ ఏర్పాటు చేయడం జరిగింది. తదనంతరం ఐ ఎన్ పి ఆదేశం మేరకు దేవాలయంలో క్లబ్ ఆధ్వర్యంలో ప్రసాదం వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐ ఈ సి అధికారి జంధ్యం మాధవి ఐ. పి.సి పబ్బ అరుణ , రీజియన్ చైర్ పర్సన్ సూర గీత , రీజియన్ సెక్రటరీ మాడిశెట్టి ఉమాదేవి , క్లబ్ అధ్యక్షులు గంప హరిణి, ప్రధాన కార్యదర్శి కేశెట్టి విశాల, కోశాధికారి ముస్త్యాల సమత, మరియు క్లబ్ సభ్యులు పాల్గొనడం జరిగింది.



# సెక్రటరీ చేతిలో మోసపోయిన బాలీవుడ్ స్టార్ హీరోయిన్

ప్రముఖ బాలీవుడ్ నటి మాజీ సెక్రటరీ వేదికా శెట్టిని ముంబై పోలీసులు అరెస్టు చేశారు. నకిలీ బిల్లులను తయారు చేసినందుకు ఆమెను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ప్రముఖ బాలీవుడ్ నటి మాజీ సెక్రటరీ వేదికా శెట్టిని ముంబై పోలీసులు అరెస్టు చేశారు. నకిలీ బిల్లులను తయారు చేసినందుకు ఆమెను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మే 2022 నుంచి ఆగస్ట్ 2024 మధ్య వేదికా శెట్టి రూ.76 లక్షలు విలువ గల నకిలీ బిల్స్ ను తయారు చేసి, ఆ బిల్స్ పై ఆలియా భట్ సంతకాలు తీసుకుని వాటిని తన క్లోజ్ ఫ్రెండ్స్ అకౌంట్స్ లోకి ట్రాన్స్‌ఫర్ చేశారు వేదికా శెట్టి. ఈ రెండేళ్లలో వేదికా శెట్టి అక్షరాలా రూ.76 లక్షలను దుర్వినియోగం చేసినట్టు పోలీసుల దర్యాప్తులో తేలింది. అయితే ఈ విషయంపై ఆలియా భట్ టీమ్ ఈ ఏడాది మొదట్లో కేసు నమోదు చేయగా, కేసు ఫిర్యాదైన తర్వాత నుంచి గత కొన్ని నెలలుగా ఆమె పరారీలో ఉన్నారు. మొత్తానికి పోలీసులు 5 నెలల పాటూ వెతికి వేదికా శెట్టిని బెంగుళూరులో అరెస్ట్ చేసి స్థానిక కోర్టులో హాజరు పరిచారు. కోర్టులో హాజరుపరిచాక అటు పిమ్మట వేదికా శెట్టి పోలీసులు జులై 10 వరకు కస్టడీకి తరలించారు. ప్రస్తుతం ఈ విషయంలో దర్యాప్తు కొనసాగుతంది. వేదికతో పాటూ ఈ కేసులో ఇన్వాల్వ్ అయిన ఇతర వ్యక్తులపై కూడా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. అయితే వేదికా శెట్టి చేసిన మోసం బయటికొచ్చాక ఆలియా తల్లి సోనీ రజ్దాన్ పోలీసులకు కంప్లైంట్ చేశారు. ఆలియా భట్ కెరీర్ విషయానికొస్తే ప్రస్తుతం ఆమె ఆల్ఫా మూవీ షూటింగ్ లో బిజీగా ఉన్నారు. ఈ సినిమా డిసెంబర్ 25, 2025న క్రిస్మస్ సందర్భంగా ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సినిమాలో ఆలియాతో పాటూ శార్వరి వాఘ్ కూడా ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. ఇది కాకుండా లవ్ వార్ మూవీలో కూడా ఆలియా నటిస్తున్నారు. వీటితో పాటూ మరికొన్ని సినిమాల కోసం కథలు వింటూ ఆలియా బిజీగా ఉన్నారు.

# మళ్లీ విలన్‌గా మారుతున్న యంగ్ హీరో!




అభిమానుల సపోర్ట్‌తో తమిళ సినిమా మందాడిలో విలన్‌గా పరిచయం అవుతున్నానని, ఇదే తన తొలి తమిళ సినిమా అని వెల్లడించాడు. విభిన్నమైన కథలని ఎంచుకుంటూ వరుస విజయాల్ని తన ఖాతాలో వేసుకుంటున్నాడు యంగ్ హీరో సుహాస్. కథాబలమున్న సినిమాలతో నటుడిగా ప్రశంసలతో పాటు వరుస సక్సెస్‌లని సొంతం చేసుకుంటూ యంగ్ హీరోల రేసులో తనదైన పంథాలో దూసుకుపోతున్నాడు. షార్ట్ ఫిలింస్‌తో కెరీర్ ప్రారంభించి క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా, హీరో ఫ్రెండ్ పాత్రలతో ఆకట్టుకుంటూ వచ్చిన సుహాస్ %-%కలర్ ఫోటోతో హీరోగా అరంగేట్రం చేయడం తెలిసిందే. కెరీర్ ప్రారంభం నుంచి కథాబలమున్న సినిమాలని ఎంచుకుంటూ హీరోగా తన ప్రత్యేకతని చాటుకుంటున్నాడు. రీసెంట్‌గా కీర్తిసురేష్‌తో కలిసి ఉప్పుకప్పురంబు సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చిన సుహాస్ త్వరలో 'ఓ భామ అయ్యో రామ' సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. రాము గోదాల దర్శకుడిగా పరిచయం అవుతున్న ఈ సినిమా జూలై 11న థియేటర్లలోకి రాబోతోంది. దీనితో పాటు మరో రెండు సినిమాలు కేబుల్ రెడ్డి, ఆనందరావు అడ్వెంచర్స్‌లలో నటిస్తున్నాడు. ఇదిలా ఉంటే సుహాస్ మరో సారి విలన్‌గా కనిపించడానికి రెడీ అయిపోయాడు. గతంలో హిట్2లో సైకో విలన్‌గా నటించి ఆశ్చర్యపరిచిన సుహాస్ మరోసారి విలన్ అవతారం ఎత్తబోతున్నాడు. అది కూడా ఓ కమెడియన్ మూవీ కోసం. వివరాల్లోకి వెళితే.. విడుదలై సినిమాతో హీరోగా మారిన తమిళ కమెడియన్ సూరి హీరోగా మందాడి పేరుతో ఓ తమిళ మూవీ రూపొందుతోంది. ఇందులో సుహాస్ విలన్‌గా కనిపించబోతున్నాడు. ఈ విషయాన్ని ఇటీవల జరిగిన 'ఓ భామ అయ్యో రామ 'ప్రీ రిలీజ్ ఈవెంట్లో సుహాస్ వెల్లడించాడు.అభిమానుల సపోర్ట్‌తో తమిళ సినిమా 'మందాడి'లో విలన్‌గా పరిచయం అవుతున్నానని, ఇదే తన తొలి తమిళ సినిమా అని వెల్లడించాడు. అంతే కాకుండా ఇందులో హీరోయిన్‌గా నటిస్తున్న హీరోయిన్ మాళవిక తన స్నేహితుల క్రష్ అని తెలపడం విశేషం. ఇటీవల మందాడి ఫస్ట్ లుక్‌ని విడుదల చేయడం దానికి ప్రేక్షకుల నుంచి భారీ స్థాయిలో ఆదరణ లభించడం తెలిసిందే. హిట్ 2లో సైకో విలన్‌గా షాకింగ్ పెర్ఫార్మెన్స్‌తో అదరగొట్టిన సుహాస్ తమిళ మూవీ మందాడిలోనూ అదే తరహాలో ఆకట్టుకుని శభాష్ అనిపించుకుంటాడేమో వేచి చూడాల్సిందే.

# వర్షాలుంటే అలా..లేకపోతే ఇలా!




పవన్ కళ్యాణ్ హీరోగా నటించిన 'హరిహరవీరమల్లు' రిలీజ్ కు రెడీ అవుతోన్న సంగతి తెలిసిందే. జులై 24న గ్రాండ్ గా రిలీజ్ అవుతుంది. ఇప్పటికే సోషల్ మీడియాలో ప్రచారం పనులు కూడా మొదలయ్యాయి. పవన్ కళ్యాణ్ హీరోగా నటించిన 'హరిహరవీరమల్లు' రిలీజ్ కు రెడీ అవుతోన్న సంగతి తెలిసిందే. జులై 24న గ్రాండ్ గా రిలీజ్ అవుతుంది. ఇప్పటికే సోషల్ మీడియాలో ప్రచారం పనులు కూడా మొదలయ్యాయి. వీరమల్లును వీలైనంతగా జనాలకు ఎక్కించాలని ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే ఈ సినిమా ప్రీరిలీజ్ ఈవెంట్ ఎక్కడ నిర్వహిస్తారు? అన్నది ఇంత వరకూ క్లారిటీ లేదు తొలిసారి రిలీజ్ తేదీ ప్రకటించిన నేపథ్యంలో తిరుపతిలో నిర్వహించాలని సన్నాహాలు చేసారు. అధికారికంగా ప్రకటన కూడా చేసారు. కానీ వాయిదా పడటంతో మళ్లీ ఆ చర్చ జరగలేదు. తాజాగా మళ్లీ రిలీజ్ తేదీ ప్రకటించిన నేపథ్యంలో ప్రీరిలీజ్ వెన్యూ ఎక్కడ? అన్న చర్చమొదలైంది. ఈ నేపథ్యంలో చిత్ర నిర్మాత రెండుప్రాంతాలను పరిశీలిస్తున్నట్లు తెలిసింది. విజయవాడ లేదా? తిరుపతిలో నిర్వ హించాలనుకుంటున్నారట. ఈ విషయాన్ని చిత్ర నిర్మాత ఏ. ఎం. రత్నం తెలిపారు. విజయవాడ వేదిక అవ్వాలంటే ఆరోజు వర్షాలు పడాలి. అప్పుడే ఇన్ డోర్ వేదికగా విజయవాడ అవుతుందన్నారు. వర్షాలు లేకపోతే మాత్రం తిరుపతిలోనే ప్రీ రిలీజ్ నిర్వహిస్తామన్నారు. దీంతో ప్రీ రిలీజ్ వెన్యూ ఎక్కడ అన్నది నాలుగు రోజుల ముందు అధికారికంగా వెల్లడిస్తామన్నారు. అంటే నాలుగు రోజుల ముందు ఏపీలో వాతావరణాన్ని బట్టి వేదికగా ఎక్కడ అన్నది డిసైడ్ చేస్తారు. ఈవెంట్ కు మాత్రం పవన్ కళ్యాణ్ తప్పక హాజరవుతారు. ఇంత వరకూ పవన్ కళ్యాణ్ ఏ ప్రచార కార్యక్రమానికి హాజరు కాని సంగతి తెలిసిందే. ప్రచారానికి సంబంధించిన వ్యవహారమంతా నిర్మాతలు...హీరోయిన్లు భుజాన వేసుకుని మోస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రీ రిలీజ్ ఈవెంట్ కు మాత్రం పీకే తప్పక హాజరవుతారు. పవన్ కెరీర్ లో ఇదే తొలి పాన్ ఇండియా సినిమా అన్న సంగతి తెలిసిందే. అయితే ఈ సినిమా రిలీజ్ కంటే ముందే పవన్ రాజకీయాల కారణంగా పాన్ ఇండియాలో ఫేమస్ అయిన సంగతి తెలిసిందే.

# బ్యాడాస్ ఫస్ట్ లుక్.. సిద్ధు బాయ్ ఈసారి మరింత క్రేజీగా..




స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ హీరోగా తెరకెక్కుతున్న ఈ సినిమాకు బ్యాడాస్ అనే టైటిల్ ఖరారు చేశారు. టైటిల్‌తో పాటు వచ్చిన ఫస్ట్ లుక్ పోస్టర్ మాత్రం ఓ రేంజ్‌లో వైరల్ అవుతోంది. టాలీవుడ్‌లో కంటెంట్‌ను బలంగా నమ్మే నిర్మాణ సంస్థల్లో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ ఒకటి. వరుస విజయాలతో దూసుకెళ్తున్న ఈ బ్యానర్ ఇప్పుడు మరో యంగ్ అండ్ ఎనర్జిటిక్ ప్రాజెక్ట్‌ను ప్రకటించింది. స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ హీరోగా తెరకెక్కుతున్న ఈ సినిమాకు బ్యాడాస్ అనే టైటిల్ ఖరారు చేశారు. టైటిల్‌తో పాటు వచ్చిన ఫస్ట్ లుక్ పోస్టర్ మాత్రం ఓ రేంజ్‌లో వైరల్ అవుతోంది. **'If middle finger was a man** అనే క్యాప్షన్‌తో విడుదల చేసిన పోస్టర్‌లో సిద్ధు సిగరెట్ వెలిగించుకుంటూ కనిపించారు. చుట్టూ మీడియా కెమెరాలు, అటిట్యూడ్‌తో ఆయన లుక్ అంతా అటెన్షన్‌ను దక్కించుకుంది. టైటిల్ డిజైన్, క్యాప్షన్ ప్రెజెంటేషన్ చూస్తుంటే ఇది సాధారణ కథ కాదనే స్పష్టమవుతోంది. టైటిల్ బోల్డ్ గా ఉండటమే కాకుండా, సినిమా సబ్జెక్ట్ కూడా స్ట్రాంగ్ గా ఉంటుందని సినీ జనాలు అంటున్నారు.ఈ సినిమాకు రవికాంత్ పేరెపు దర్శకత్వం వహిస్తున్నారు. ఆయన దర్శకత్వంలో తెరకెక్కిన 'కృష్ణ అండ్ హిజ్ లీల'తో సిద్ధు జొన్నలగడ్డ బ్లాక్‌బస్టర్ అందుకున్న సంగతి తెలిసిందే. ఇప్పుడు అదే జోడీ మళ్లీ కలవడంతో అంచనాలు రెట్టింపు అయ్యాయి. ఆ సినిమాలో పర్సనాలిటీ మీద పంచ్‌లు పడితే.. ఈసారి హై వోల్టేజ్ రేంజ్ లో ఉంటుందనే భావన క్రియేట్ అవుతోంది. ఈ సినిమాకి కథను సిద్ధు, రవికాంత్ ఇద్దరూ కలిసి రాసినట్టు సమాచారం. కథ, కథనాల్లోనే కాదు.. ప్రెజెంటేషన్‌లోనూ వినూత్నంగా ఉండే ప్రయత్నం చేస్తున్నారని టీమ్ చెబుతోంది. బడా నిర్మాణ సంస్థలు సితార ఎంటర్టైన్మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ కలిసి నిర్మిస్తున్న ఈ చిత్రం 2026లో విడుదల కానుంది. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో వస్తున్న ఈ సినిమా భారీ స్థాయిలో తెరకెక్కనుంది. సిద్ధు జొన్నలగడ్డ గతంలో డీజే టిల్లు, టిల్లు స్క్వేర్ సినిమాలతో మంచి సక్సెస్ అందుకున్నారు. ఆ తరువాత వచ్చిన జాక్ మాత్రం ఆశించిన రిజల్ట్ ఇవ్వలేదు. ఇప్పుడు 'బ్యాడాస్'తో తన మార్క్‌ని మళ్లీ ప్రూవ్ చేసుకోవాలని సిద్ధు చూస్తున్నారు. టిల్లు ఫ్రాంచైజీ తరువాత వస్తున్న మూడో సినిమా కావడం, మాస్ స్టైలిష్ లుక్‌తో రాబోవడం విశేషం. మొత్తంగా, 'బ్యాడాస్' మొదటి లుక్ తోనే బజ్‌ను పెంచేలా చేసింది. పోస్టర్‌లో చూపించిన కాన్సెప్ట్, టైటిల్, డిజైన్ అన్ని గట్స్ ఉన్నవిగా కనిపిస్తున్నాయి. ఇకపై ఒక్కో అప్డేట్‌తో సినిమా ప్రమోషన్ రేంజ్ పెరిగే అవకాశం ఉందనే చెప్పాలి.

# భాగ్య శ్రీ అందుకు వెయిటింగ్..?



కింగ్ డం మాత్రమే కాదు రామ్ సినిమాతో కూడా భాగ్య శ్రీ యూత్ ఆడియన్స్ కి మరింత దగ్గర కానుంది. మిస్టర్ బచ్చన్ తో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన భాగ్య శ్రీ బోర్స్ ఆ సినిమా ఫలితంతో సంబంధం లేకుండా వరుస అవకాశాలు అందుకుంది. విజయ్ కింగ్ డం తో పాటు రామ్ తో ఆంధ్రా కింగ్ తాలూకా సినిమాలో నటిస్తున్న భాగ్య శ్రీ ఈ రెండు సినిమాలతో తెలుగులో పాపులారిటీ సంపాధించాలని చూస్తుంది. విజయ్ దేవరకొండ కింగ్ డమ్ సినిమా ఈ నెల చివరన రిలీజ్ అవుతుంది. ఈ సినిమా పై అమ్మడు చాలా హోప్స్ పెట్టుకుంది. గౌతం తిన్ననూరి డైరెక్షన్ లో తెరకెక్కిన కింగ్ డమ్ సినిమాలో భాగ్య శ్రీ రోల్ కూడా ఇంప్రెస్ చేస్తుందని అంటున్నారు. సినిమాలో ఆమె విజయ్ గర్ల్ ఫ్రెండ్ గా కనిపిస్తుంది. ఇప్పటికే సినిమా నుంచి వచ్చిన హృదయం లోపల సాంగ్ సూపర్ హిట్ అయ్యింది. అంతేకాదు విజయ్ తో భాగ్య శ్రీ లిప్ లాక్ కూడా సూపర్ హిట్ అయ్యింది. భాగ్య శ్రీ తెలుగులో చేసిన తొలి సినిమా మిస్టర్ బచ్చన్ నిరాశపరచింది. ఆ సినిమా ఫ్లాపైనా అమ్మడికి అవకాశాలు వెల్లువలా వచ్చాయి. ఐతే టాలీవుడ్ లో తొలి హిట్ కోసం ఎంతో ఆసక్తిగా ఉంది భాగ్య శ్రీ. అది విజయ్ కింగ్ డమ్ తోనే సాధించాలని చూస్తుంది. కింగ్ డమ్ ప్రమోషనల్ కంటెంట్ చూస్తే తప్పకుండా హిట్టు పడేలా ఉంది. ఐతే ఈ సినిమాతో నిజంగానే హిట్టు పడితే భాగ్య శ్రీ రేంజ్ మరింత పెరిగే ఛాన్స్ ఉంది. కింగ్ డం మాత్రమే కాదు రామ్ సినిమాతో కూడా భాగ్య శ్రీ యూత్ ఆడియన్స్ కి మరింత దగ్గర కానుంది. ఈ రెండు సినిమాలు అనుకున్న రేంజ్ సక్సెస్ పడితే భాగ్యానికి ఇక తిరుగు ఉండదని చెప్పొచ్చు. భాగ్య శ్రీ మాత్రం ఈ సినిమాల మీద చాలా కాన్ఫిడెంట్ గా ఉంది. సినిమాల్లో యాక్టింగ్ తో పాటు గ్లామర్ విషయంలో కూడా వెనక్కి తగ్గని భాగ్య శ్రీ కింగ్ డమ్, ఆంధ్రా కింగ్ తాలూకా సినిమాల్లో గ్లామర్ షోతో కూడా అలరిస్తుందని తెలుస్తుంది. హిట్టు పడకపోతేనే అమ్మడు ఈ రేంజ్ ఫాం కొనసాగిస్తుంటే ఇక సూపర్ హిట్ పడితే మాత్రం భాగ్య శ్రీ పంట పడినట్టే అని చెప్పొచ్చు.

# షాలిని కంబ్యాక్ ఎప్పుడు..?




ఇక్కడ డైరెక్టర్స్ తో రెగ్యులర్ టచ్ లో ఉంటుందని టాక్. పాన్ ఇండియా లెవెల్ లో తెలుగు సినిమాలు చేస్తున్న హంగామా తెలిసిందే. అర్జున్ రెడ్డి సినిమాతో సక్సెస్ కొట్టిన విజయ్ దేవరకొండ మంచి క్రేజ్ తెచ్చుకున్నాడు. ఐతే ఆ సినిమాలో హీరోయిన్ గా నటించిన షాలిని పాండే మాత్రం కెరీర్ లో సక్సెస్ అవ్వలేకపోయింది. షాలిని తెలుగులో కొన్ని సినిమాలు చేసినా ఆమెకు అంతగా క్రేజ్ రాలేదు. కాస్త బొద్దుగా మారడం సమస్య అయ్యిందని గుర్తించిన ఆమె స్లిమ్ గా మారి షాక్ ఇచ్చింది. ఐతే అలా మారినా కూడా అమ్మడికి ఛాన్స్ లు రావట్లేదు. షాలిని కంబ్యాక్ ఎప్పుడు ఇస్తుందా అని ఆమెని ఇష్టపడే ఆడియన్స్ ఎదురుచూస్తున్నారు. అటు కోలీవుడ్, బాలీవుడ్ లో అమ్మడు చేసిన ప్రయత్నాలు కూడా వర్క్ అవుట్ కాలేదు. ముఖ్యంగా బాలీవుడ్ లో ఎలాంటి సినిమా అయినా, పాత్ర అయినా చేస్తూ వస్తుంది షాలిని కానీ ఎందుకో ఆమెకు అక్కడ లక్ కలిసి రావట్లేదు. టాలీవుడ్ పై స్పెషల్ ఇంట్రెస్ట్ చూపిస్తుంది షాలిని.ఇక్కడ డైరెక్టర్స్ తో రెగ్యులర్ టచ్ లో ఉంటుందని టాక్. పాన్ ఇండియా లెవెల్ లో తెలుగు సినిమాలు చేస్తున్న హంగామా తెలిసిందే. అందుకే షాలిని ఇక్కడ మళ్లీ ఫాం లోకి రావాలని, వరుస ఆఫర్లు అందుకోవాలని ట్రై చేస్తుంది. షాలిని పాండే తిరిగి సినిమా అవకాశాలు అందుకుంటే మాత్రం ఆమె ఫ్యాన్స్ కి పండగ అన్నట్టే. పుష్ప లో శ్రీవల్లి ఛాన్స్ కోసమే షాలిని స్లిమ్ గా మారిందన్న టాక్ సోషల్ మీడియాలో నడుస్తుంది. ఆ వార్తల్లో నిజం ఎంతో తెలియదు కానీ పుష్ప శ్రీవల్లి ఛాన్స్ షాలిని అందుకుని ఉంటే సినిమా వల్ల ఆమెకు డబుల్ క్రేజ్ ఏర్పడేది. కానీ శ్రీవల్లిగా రష్మిక కూడా అదరగొట్టేసిన విషయం తెలిసిందే.సినిమాల్లో ఛాన్స్ లు రావడం అనేది చాలా కష్టం. హిట్ ఫాం లో ఉంటే ఏమో కానీ ఫ్లాపులు పడ్డాక తిరిగి అవకాశాలు దక్కించుకోవడం కష్టమే. సినిమాలు చేస్తూ ఫోటో షూట్స్ తో ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది షాలిని. మళ్లీ విజయ్ దేవరకొండ లాంటి హీరో సినిమాల్లో నటిస్తే కానీ షాలిని తిరిగి ఫాం లోకి వచ్చే అవకాశం ఉండదు. ఐతే విజయ్ షాలిని కాంబో సినిమా వచ్చే ఛాన్స్ ఉందా.. అర్జున్ రెడ్డి కాంబినేషన్ రిపీట్ చేస్తే ఆడియన్స్ చూస్తారా అన్నది తెలియాల్సి ఉంది. షాలిని పాండే మాత్రం ఏమాత్రం ఫోకస్ షిఫ్ట్ అవ్వకుండా టాలీవుడ్ లో ఛాన్స్ ల కోసం ప్రయత్నాలు చేస్తూనే ఉంది.

# వీరమల్లు.. కింగ్డమ్ తో థియేటర్లు కళకళలాడుతాయా..?

ఈ రెండు సినిమాల మేకర్స్ మాత్రం వారి సినిమాల ఫలితాల మీద చాలా నమ్మకంగా ఉన్నారు. సినిమాను థియేటర్ లో చూసే ఆడియన్స్ సంఖ్య రోజు రోజుకి తగ్గుతుంది. అందుకే సినిమాను ప్రేక్షకులకు చేరవేసేందుకు మేకర్స్ బీభత్సమైన ప్రమోషనల్ యాక్టివిటీస్ ప్లాన్ చేస్తున్నారు. ఈమధ్య వచ్చిన కుబేర తో కాస్త థియేటర్లు సందడిగా కనిపించాయి. మళ్లీ లాస్ట్ వీక్ సినిమాలేవి మెప్పించలేదు. మళ్లీ థియేటర్లు కళకళలాడాలంటే హిట్టు బొమ్మ పడాలి. ఈ నెల 24న పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హరి హర వీరమల్లు వస్తుంది. పవర్ స్టార్ ఫ్యాన్స్ అంతా కూడా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న వీరమల్లు సినిమాపై ట్రైలర్ ఇంకాస్త అంచనాలు పెంచింది. క్రిష్ మొదలు పెట్టిన ఈ సినిమాను జ్యోతి కృష్ణ పూర్తి చేశాడు. సినిమా ట్రైలర్ ముందు వరకు పెద్దగా బజ్ లేదు కానీ ట్రైలర్ రిలీజ్ తర్వాత సినిమా పై క్రేజ్ ఏర్పడింది. ఈ సినిమాతో పవర్ స్టార్ ఫ్యాన్స్ హంగామా థియేటర్ల దగ్గర ఒక రేంజ్ లో ఉండబోతుందని చెప్పొచ్చు. ఇక ఈ సినిమా తర్వాత ఈ నెల చివరి రోజున అంటే జూలై 31న విజయ్ దేవరకొండ కింగ్ డం వస్తుంది. గౌతం తిన్ననూరి డైరెక్షన్ లో తెరకెక్కిన కింగ్ డమ్ సినిమా ప్రమోషనల్ కంటెంట్ కూడా సినిమాపై భారీ హైప్ తెచ్చింది. ఈ సినిమా తప్పకుండా విజయ్ కి హిట్ ఇచ్చేలా ఉంది. సో ఈ సినిమా కూడా థియేటర్ల దగ్గర ఆడియన్స్ సందడి కనిపించేలా ఉంది. ఈ రెండు సినిమాల మేకర్స్ మాత్రం వారి సినిమాల ఫలితాల మీద చాలా నమ్మకంగా ఉన్నారు.